SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 డిసెంబర్ 2022

వారాహి

రెడీ ఫర్ ఎలక్షన్ బ్యాటిల్

శతఘ్ని న్యూస్: జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టబోయే యాత్రకు ప్రత్యేక వాహనం సిద్ధమవుతోంది. ఈ వాహనం వీడియోను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ట్విట్టర్లో పోస్ట్ చేశారు. 'వారాహి'... రెడీ ఫర్ ఎలక్షన్ బ్యాటిల్ – అని ప్రకటించారు. ఈ వాహనాన్ని, ట్రయల్ రన్ ను శ్రీ పవన్ కళ్యాణ్ గారు బుధవారం హైదరాబాద్ లో పరిశీలించారు. వాహనానికి సంబంధించి కొన్ని ముఖ్య సూచనలను పార్టీ నాయకుడు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి ఇచ్చారు. వాహనాన్ని తీర్చిదిద్దుతున్న సాంకేతిక నిపుణులతోను చర్చించారు.

దుర్గాదేవి సప్త మాతృకల్లో ఒకరు... వారాహి

ఈ వాహనానికి వారాహి అమ్మవారి పేరు పెట్టారు. అన్ని దిక్కులను కాచే అమ్మవారిగా పురాణాలు చెబుతాయి. దుర్గా దేవి సప్త మాతృకల్లో వారాహి అమ్మవారు ఒకరు... ఆ సప్త మాతృకలు రక్త బీజుడు అనే రాక్షసుడిని సంహరించారు.

వారాహి విశేషాలు

★ ప్రత్యేక లైటింగ్... ఆధునిక సౌండ్ సిస్టమ్స్

వారాహి.. వాహనాన్ని ప్రత్యేక భద్రత చర్యలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు పర్యటనలు చేసిన సందర్భంలో విద్యుద్దీపాలు ఆర్పివేసి కక్ష సాధింపు చర్యలకు దిగే సంస్కృతినీ చూస్తున్నాం. ఇటీవల విశాఖపట్నం పర్యటన సందర్భంలో వీధి దీపాలు ఆర్పివేసిన విషయం విదితమే. వారాహి వాహనంపై ప్రత్యేక లైటింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. వాహనం నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించే సందర్భంలో – లైటింగ్ పరమైన ఇబ్బందులు లేకుండా వాహనం చుట్టూ లైట్లు ఏర్పాట్లు చేశారు. ఆధునిక సౌండ్ సిస్టం వినియోగించారు. వేల మందికి స్పష్టంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారి ప్రసంగం వినిపించే విధంగా ఈ సౌండ్ సిస్టం ఉంటుంది.

వారాహి.. వాహనానికి నలువైపులా సీసీ కెమెరాలు అమర్చారు. వాహనం నిలిపిన, సభ నిర్వహించే ప్రదేశంలో పరిస్థితి రికార్డయ్యే ఫుటేజ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సర్వర్ కి రియల్ టైంలో వెళ్తుంది. 2008 నుంచి ఇప్పటి వరకు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పర్యటనల్లో ఎదురయిన అంశాలని దృష్టిలో ఉంచుకొని భద్రత చర్యలు తీసుకున్నారు.

★ కొండగట్టులో పూజలు

వాహనం లోపల శ్రీ పవన్ కళ్యాణ్ గారితోపాటు మరో ఇద్దరు కూర్చొని చర్చించుకునే ఏర్పాటు ఉంది. అక్కడి నుంచి హైడ్రాలిక్ విధానంలో మెట్లు ఉంటాయి. వాటి ద్వారా వాహనం మీదకు చేరవచ్చు.

జగిత్యాల జిల్లా కొండగట్టు క్షేత్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వారాహి వాహనానికి ప్రత్యేక పూజలు చేయించాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయించుకున్నారు. తదుపరి ఈ వాహనం పర్యటనకు వస్తుంది.

అధికార పక్షం అక్రమాలను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?

***జనసేన పార్టీ ఎస్సీ నాయకుడు శ్రీ వర్లకొండ సురేష్ పై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి**

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి, ఎస్సీ నేత శ్రీ వర్లకొండ సురేష్ గోరంట్ల ప్రాంతంలోని అధికార వైసీపీ నాయకుల అక్రమాలు, భూ దందాలపై నిలదీసినందుకు దాడులకు తెగబడటం పాలకుల దుర్మార్గాన్ని తెలియచేస్తోందని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. పెనుకొండ నియోజకవర్గం గోరంట్లలో అదికారాన్ని అడ్డుపెట్టుకొని వైసీపీ చేస్తున్న భూ ఆక్రమణల గురించి ప్రశ్నించినందుకు శ్రీ సురేష్, ఇతర జన సైనికులపై పోలీసులు కేసులు బనాయించారు. దీనిపై పార్టీ నాయకులు నిరసన తెలియచేస్తే విడిచిపెట్టారు. ఈ రోజు ఉదయం శ్రీ సురేష్, ఆయన కుమారుడిపై అంబేడ్కర్ విగ్రహం సాక్షిగా దాడి చేసి గాయపరచడాన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన పాలకులు రాక్షస రాజ్యాన్ని తలపించేలా ఎస్సీలపైనా, బడుగు బలహీన వర్గాలపైనా, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపైనా దాడులకు తెగబడుతున్నారు. పోలీసులు ఈ ఘటనపై నిష్పక్షపాతంగా వ్యవహరించి శ్రీ సురేష్, ఆయన కుమారుడిపై దాడి చేసినవారి మీద కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ ఘటన గురించి తెలియగానే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ టి.సి.వరుణ్ లతో మాట్లాడి బాధితులకు అండగా నిలవాలనీ, న్యాయ సహాయం అందించాలని తెలియచేశాం అని శ్రీ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

అద్దేపల్లి బాలాజీ పుట్టినరోజు వేడుకలలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం

శతఘ్ని న్యూస్: తుని నియోజకవర్గం: తుని టౌన్ జనసేన సీనియర్ నాయకులు మరియు తుని నియోజకవర్గ రాదా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అద్దేపల్లి బాలాజీ పుట్టినరోజు సందర్భంగా బుధవారం తుని టౌన్ లో హైమా నేత్రాలయం వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చెయ్యటం జరిగింది. వైద్య శిబిరం అనంతరం కేక్ కట్ చేసి బాలాజీ కు శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తాను అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటనందూరు మండల అధ్యక్షులు పెదపాత్రుని శ్రీనివాసు, కిషోర్, ప్రసాద్, ఉదయ్, వేగిశెట్టి రమణ, కొండబాబు, వాడపల్లి రాము, మహేష్, గెడ్డమూరి సురేష్, వేమవరపు నాగబాబు, బొప్పన రాము, ముక్కురపు శివ, కన్నా, సాయి, శ్యాం, పి. ఈశ్వరరావు, ప్రకాష్, చిన్నారి మరియు నియోజకవర్గం జనసైనికులు పాల్గొని కంటి వైద్య శిబిరం విజవంతం చెయ్యటం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 08 డిసెంబర్ 2022

ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం పోరాడుతున్న నాయకుడు పవన్ కళ్యాణ్

*** కొవ్వూరు, పి.గన్నవరం జనసేన నేతలు, కార్యకర్తలతో పీఏసీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు**

శతఘ్ని న్యూస్: వై.సీ.పీ. వికృత చేష్టలు, విధ్వంసకర పాలన కారణంగా అతలాకుతలం అవుతున్న ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం, రేపటి పౌరుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోరాడుతున్నారని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు గారు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని, అవినీతి రహిత పరిపాలన ఆశించే ప్రతీ ఒక్కరూ శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మద్దతు తెలపాలని కోరారు. కొవ్వూరు, పి.గన్నవరం నియోజక వర్గాల పార్టీ నేతలు, జనసేన కార్యకర్తలతో శ్రీ కొణిదెల నాగబాబు గారు బుధవారం రాజమండ్రిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన బలపరిచిన అభ్యర్థులుగా పోటీ చేసి గెలిచిన ప్రజా ప్రతినిధులు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుంటున్నారని అన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ అభ్యర్థుల అందరి విజయం కోసం కార్యకర్తలు అంతా ఐకమత్యంతో పని చేసి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చూడడమే ధ్యేయంగా పెట్టుకోవాలని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక ధర్మబద్ధమైన ప్రజాహిత పరిపాలన ఎలా ఉంటుందో చేసి చూపిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తూ.గో. జిల్లా అధ్యక్షుడు శ్రీ కందుల దుర్గేశ్, పిఏసీ సభ్యులు శ్రీ పితాని బాలకృష్ణ, పార్టీ నేతలు శ్రీ మేడా గురుదత్, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, శ్రీమతి గంటా స్వరూప, శ్రీమతి ప్రియా సౌజన్య, శ్రీ బత్తుల బలరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

★ జనసేనలో చేరిన శ్రీమతి బెల్లపు విజయలక్ష్మి

రాజానగరం నియోజక వర్గానికి చెందిన శ్రీమతి బెల్లపు విజయలక్ష్మి పీ.ఏ.సీ. సభ్యుడు శ్రీ కొణిదెల నాగబాబు గారు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.

వర్లకొండ సురేష్ పై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి: జనసేన డిమాండ్

శతఘ్ని న్యూస్: పెనుగొండ నియోజకవర్గంలోని గోరంట్ల పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములలో పేద ప్రజలకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలను వైసీపీ నాయకులు ఆక్రమించుకుంటున్న తరుణంలో దానిని ప్రశ్నించినటువంటి జనసేన నాయకులపై వైసీపీ ప్రభుత్వం జనసేన నాయకులు 5 మంది పై కేసులు మోపి వైసీపీ నాయకుల ఒత్తిళ్ల తో నాయకులను పోలీసులతో వారిని కొట్టించి ఇబ్బంది పెట్టడం జరిగింది. ప్రభుత్వ భూములను కబ్జా చేసినటువంటి వైసీపీ నాయకులు బుధవారం ఉదయం తన పని నిమిత్తం రోడ్డుపైన వస్తున్నటువంటి జిల్లా కార్యదర్శి సురేష్ ఆయన కుమారునిపై వైసీపీ నాయకులు విచక్షణారహితంగా దాడి చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న టువంటి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీ.సీ.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, అబ్దుల్ నియోజకవర్గ ఇంచార్జ్ లు ఆకుల ఉమేష్, సాకే పవన్ కుమార్, జిల్లా కార్యదర్శిలు రాపా ధనుంజయ్, అవుకు విజయ్ కుమార్, పెనుగొండ నియోజకవర్గ నాయకులు అందరూ కలిసి దాడిలో గాయపడినటువంటి సురేష్ ని, ఆయన కుమారుడిని, అక్రమ కేసులు బనాయించిన నాయకులని పరామర్శించి కుటుంబాలకి మనోధైర్యం ఇవ్వడం జరిగింది. ఎవరైతే దాడి చేశారో వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించి వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఆత్మకూరులో పవనన్న ప్రజాబాట 35వ రోజు

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు: పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 35వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జమ్మలపాలెం, వందూరుగుంట ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ.. జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ పవనన్న ప్రజాబాట సాగుతుంది. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా డ్రైనేజీ సౌకర్యం, వీధి దీపాలవంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు వంశీ, చంద్ర, సురేంద్ర, భాను, పవన్, అనిల్, ఆనంద్, హరిబాబు, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 డిసెంబర్ 2022



రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీలోకి మరో వైసీపీ నాయకురాలు చేరిక

శతఘ్ని న్యూస్: రాజానగరం: సీతానగరం గ్రామం వైసీపీ పార్టీలో అత్యంత కీలకంగా పనిచేసిన దళిత నాయకురాలు బెల్లపు విజయలక్ష్మి ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్న వైసిపి ప్రభుత్వం తీరు పట్ల విసుగుచెంది మరియు జనసేన పార్టీ ఆశయాలు నచ్చి రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ శ్రీమతి వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈమెకు వెంకటలక్ష్మి జనసేన కండువా మెడలో వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మద్దాల యేసుపాదం, పోసుపో రత్నాజీ రావు, బండి సత్య ప్రసాద్, బొడ్డపాటి నాగేశ్వరరావు, బొంగా స్టాలిన్ పాల్గొన్నారు.

జనసేన లక్ష్మ క్యాలెండర్ల పంపిణీకి సర్వం సిద్ధం..
మొదటి క్యాలెండర్ ను ఆవిష్కరించిన నాగబాబు

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు విచ్చేసిన పీఏసీ సభ్యులు, మెగా బ్రదర్ కొణిదల నాగబాబు ను.. రాజమండ్రి షెల్టన్ హోటల్ నందు.. నాయకులు, జనసైనికులతో కలిసి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటి అయిన రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ.. అనంతరం పీఏసీ సభ్యులు నాగబాబు రాబోవు రోజుల్లో చేపట్టబోయే కార్యచరణను జనశ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ ప్రత్యేకంగా ముద్రించిన క్యాలెండర్ ను నాగబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ఇతర పెద్దలు, నాయకులు, జనసైనికుల మధ్య ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ లో జనసేన పార్టీ తరపున చేపట్టిన కార్యక్రమాలను, భవిష్యత్తులో చేపట్టబోయే వివిధ కార్యక్రమాలతో కూడిన విషయాలు ముద్రించిన ఈ క్యాలెండర్ నియోజకవర్గంలో లక్షకు పైగా ప్రతి గడపకు అందేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పెద్దలు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ పాలనలో ఉన్నామా?.. రౌడిల పరిపాలనలో ఉన్నామా?: గంగారపు

రామచంద్ర యాదవ్ పై దాడిని ఖండించిన గంగారపు రామదాసు చౌదరి

శతఘ్ని న్యూస్: పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు రామచంద్ర యాదవ్ ఇంటిపై వైసీపీ నాయకులు చేసిన దాడిని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వినర్ గంగారపు రామదాసు చౌదరి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో రామదాసు చౌదరి రామచంద్ర యాదవ్ ఇంటికి వెళ్ళి ఆయనను పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామచంద్ర యాదవ్ గారి ఇంటిపై గత ఆదివారం అర్ధరాత్రి దాదాపుగా ఐదువందల మందికి పైగా వైసీపీ నాయకులు దాడి చేసి ఇల్లు, కార్లు, గేట్లు ధ్వంసం చేసి భయంకరమైన వాతావరణం సృష్టించారు.. ఇలాంటి అరాచక సంఘటనలు జరుగుతున్నా చోద్యం చూస్తున్న పోలీసు వ్యవస్థ.. అసలు మనం ప్రజాస్వామ్య పరిపాలనలో ఉన్నామా..? లేక రౌడిల పరిపాలనలో ఉన్నామా..? అని ప్రశ్నిస్తూ.. వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. అదేవిధంగా ఉమ్మడి చిత్తూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం కూడా ఈ ఘటననను తీవ్రంగా ఖండించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 డిసెంబర్ 2022

జనసేనలోకి మాల ఐక్యవేదిక అధ్యక్షుడు తిరే రవి దేవా



శతఘ్ని న్యూస్: ఉండ్రాజవరం: విద్యార్థి దశ నుంచే నాయకునిగా 25 వసంతాల అనుభవంతో అనేక ప్రజా పక్ష పోరాటాలతో పేరొందిన తిరే రవిదేవా, దళిత ఉద్యమాలతో అణగారిన వర్గాల అభ్యున్నతికై, దళిత హక్కుల సాధనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా రాజ్యాంగబద్ధమైన ప్రజా పోరాటాలతో ఎన్నో దళిత ఉద్యమాలు చేపట్టిన జాతీయ దళిత ఉద్యమ నేత రవిదేవా, చిరంజీవి అభిమానిగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజారాజ్యం పార్టీ స్థాపన అనంతరం రాజకీయాలపై ఆసక్తి తో పశ్చిమగోదావరి జిల్లా యువజన కార్యదర్శిగా ప్రజా రాజ్యం పార్టీలో సేవలందించారు. అనంతపరిణామాలతో రాజకీయాలకు అతీతంగా దళిత ఉద్యమాల్లో తనదైన శైలిలో ఉభయ రాష్ట్రాల్లో దళిత హక్కులకై పోరాడుతూ యువతలో బహుళ ప్రచుర్యం పొంది దళిత పోరాటాల్లో ప్రత్యక్షంగా చురుకైన పాత్ర పోషిస్తూ జాతీయస్థాయిలో మాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు తిరే రవి దేవా బుధవారం రాజమండ్రిలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొణిదెల నాగబాబు సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. మాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు తిరే రవిదేవా ఈ సందర్భంగా మాట్లాడుతూ చిరంజీవి అభిమానిగా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకై, విలాసవంతమైన జీవితాన్ని ప్రజల కొరకు త్యాగం చేస్తూ అనుక్షణం తన అభిమానుల కోసం, భావితరాల భవిష్యత్తు కొరకు జనసేన పార్టీని స్థాపించిన పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలకు ఆకర్షితుడై, ఒక్క పవనిజం ద్వారా మాత్రమే కులాలకు మతాలకు అతీతమైన సమాజ స్థాపన జనసేనతోనే సాధ్యమని తన అనుచరగణంతో పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నిడదవోలు నియోజకవర్గం ఇంచార్జి ప్రియా సౌజన్య మాట్లాడుతూ జనసేన కుల మతాలకు అతీతంగా ప్రజా పక్షాన ఉంటుంది అనడానికి జాతీయ దళిత నాయకుడు తిరే రవిదేవా చేరిక ఉదాహరణ అని అన్నారు. కాల్దారి గ్రామం నుండి లంకోజుల మాణిక్యం మరియు రవిదేవా అనుచరులు జనసేన పార్టీలో చేరారు, ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం మండలం అధ్యక్షుడు వీరమళ్ళ బాలాజీ, కె.సావరం ఎంపీటీసీ కాకర్ల కరుణాకర్, రంగా రమేష్, జవ్వాది వినయ్, కైగా ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ విజేత సంకు కృపారావుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

శతఘ్ని న్యూస్: మైలవరం:స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో కామన్వెల్త్ క్రీడలలో పవర్ లిఫ్టింగ్ విజేత సంకు కృపారావును జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు పాల్గొన్నారు. వెంకటాపురం నుండి ర్యాలీగా మైలవరం జనసేనపార్టీ కార్యాలయం వరకు చేరుకొని తదుపరి పార్టీ కార్యాలయంలో కృపారావును ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్కల గాంధీ మాట్లాడుతూ జనసైనికుల సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ కృపారావుకి ఉంటాయని అదేవిధంగా మా రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సైతం ఏపీ శాప్ చైర్మన్ కి లెటర్ రాయడం జరిగిందని, ప్రభుత్వం ఇకనైనా ఇటువంటి ప్రతిభావంతులైన క్రీడాకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కృపారావు మాట్లాడుతూ తనకు సహాయ, సహకారాలు అందజేసిన జనసైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, జి కొండూరు మండల అధ్యక్షులు వై. నరసింహారావు, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ, మైలవరం మండల ఉపాధ్యక్షులు పడిగల ఉదయ్, జనసేన నాయకులు బత్తిన శ్రీనివాసరావు, భూక్యచిరంజీవి, పసుపులేటి నాగరాజు, ఆనం విజయ్, మాదాసు సుబ్బారావు, కూసుమంచి కిరణ్ కుమార్, పొన్నూరు విజయ్, చంద్రాల మురళీకృష్ణ, సిరియాల వర్మ, చిట్టిమాద వెంకటకృష్ణ, వెంకటస్వామి, ప్రవీణ్, బి.వి.ఎస్.కే.ప్రసాద్, పసుపులేటి శ్రీనివాసరావు, సంగు రాంబాబు, జనసైనికులు, వీర మహిళలు, మెయిన్ సెంటర్ యూత్ మరియు కృపారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జగ్గయ్య చెరువు ను మోడ్రన్ జగ్గయ్య చెరువుగా తీర్చిదిద్దుతాం: మాకినీడి

శతఘ్ని న్యూస్: పిఠాపురం: రాష్ట్ర అభివృద్ధికై.. జనసేనకు ఒక్క చాన్స్ ఇవ్వండి 8వ రోజు కార్యక్రమంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి స్థానిక పిఠాపురం పట్నం జగ్గయ్య చెరువులో పర్యటించి.. స్థానికుల సమస్యలు, వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు వారికి ఉన్న రోడ్డు, కుళాయి, వీధి దీపాలు సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేనకు పిఠాపురం నియోజకవర్గం మొత్తం విశేష స్పందన లభిస్తుందని ఆన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని మూడున్నర సంవత్సరాలు పైగా ఈ ఇబ్బందులు అనుభవించిన ప్రజలు ప్రత్యామ్నాయంగా జనసేన చూస్తున్నారని ఇది జనసేన గెలుపుకు శుభ సూచకమని ఆమె అన్నారు. జగ్గయ్య చెరువు ప్రజలు వారికున్న మురుగు నీటి సమస్య గురించి వివరించారు. సమస్యపై ఆమె మీడియాలో స్పందిస్తూ మున్సిపాలిటి సిబ్బందిని, మున్సిపాలిటీ పాలకవర్గాన్ని ఆమె ప్రశ్నించారు, ప్రజల ఓట్లతో గెలిచింది కుర్చీలో కూర్చోవడానికి కాదు అని, వారికి వున్న సమస్యలు పరిష్కరించి, వారికి సేవ చేయడానికి మిమ్మలని అందలం ఎక్కించారు అని అన్నారు. వీరికి ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యేలా చూస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జనసేన నాయకులకు, ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల ప్రెసిడెంట్ అమరాది వల్లి, గోపు సురేష్, బుర్ర సూర్య ప్రకాష్, మేళం బాబి, కసిరెడ్డి నాగేశ్వరరావు, పబ్బినీడి దుర్గాప్రసాద్, కంద సోమరాజు, వినుకొండ అమ్మాజీ వినుకొండ శిరీష, నక్క నారాయణమూర్తి, దుర్గాప్రసాద్, శ్రీను, ఆంజనేయులు, జన సైనికులు నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంకొండ డేవిడ్ రాజు కు నివాళులు అర్పించిన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామ జనసైనికులు శ్యామ్ తండ్రి స్వర్గీయ బెల్లంకొండ డేవిడ్ రాజు ప్రథమ వర్ధంతి కార్యక్రమం(కొవ్వాడ గ్రామం) లో పాల్గొని అయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘంటించి నివాళులు అర్పించిన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ.

పలు కుటుంబాలను పరామర్శించిన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్: కరప, గొడ్డెటిపాలెం, వేళంగి గ్రామాల్లో ఇటీవల అస్వస్థత గురైన వారిని పలకరించి తదుపరి వివిధ కారణాల వల్ల స్వర్గస్తులైన వారికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులని పరామర్శించిన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 08 డిసెంబర్ 2022

బీసీల వెన్నుపోటు దారుడు సీఎం జగన్: పోతిన మహేష్

బీసీల వెన్నుపూస విరిచిన బీసీ వెన్నుపోటు దారుడు సీఎం జగన్
బీసీలను బిచ్చగాళ్ళుగా మార్చి జయహో బీసీ అని నాటకాలు ఆడుతున్నారు
బీసీల హృదయంలో సీఎం జగన్ కు స్థానం లేదు
బీసీ సంక్షేమ శాఖ అనాధ సంక్షేమ శాఖగా మారిపోయింది
జయహో బీసీ సభలో పాల్గొన్నది బీసీలు కాదు
సీఎం జగన్ కు వారి సొంత సామాజిక వర్గం పై ఉన్న ప్రేమ బీసీలపై లేదు
బీసీలకు ఒక్క కొత్త పథకమైన ప్రకటించారా?
బీసీలకు మాటల్లో వాటాలిస్తూ చేతల్లో మోసం చేస్తున్నారు
56 బీసీ కార్పొరేషన్ లు జగన్ భజన చేయడానికే
కుల చేతివృత్తులను నిర్వీర్యం చేశారు

శతఘ్ని న్యూస్: విజయవాడ: బీసీల వెన్నుపూస విరిచిన బీసీ వెన్నుపోటు దారుడు సీఎం జగన్ అని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన మహేష్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోతిన మహేష్ మాట్లాడుతూ.. జగన్ తన రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని, వెనుకబడిన కులాలే వెన్నుముక అంటూ అవాస్తవాలు ప్రచారం చేస్తూ బీసీలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 16,800 మంది బీసీలను అధికారానికి దూరం చేసి బీసీల వెన్నుపూస విరిచిన బీసీ వెన్నుపోటు దారుడు జగన్ గారు అని, జగన్ గారి పాలనలో బీసీలు ఓడిపోయారు. కుల చేతివృత్తులు నాశనమై ఆదరణ లేక మనుగడ సాగించలేక చతికిలపడి ఓడిపోయారని, బీసీల బడ్జెట్ను 4 ఏళ్ళ లో 25000కోట్లు పక్కదారి పట్టించి బీసీల జీవితాలను అతలాకుతలం చేసిన వ్యక్తి సీఎం జగన్ గారు అని, బీసీ మహిళలంటే జగన్ కు చులకన అందుకనే పెళ్లి కానుక పథకం, విదేశీ విద్య, విద్యోన్నతి ఐఏఎస్, ఐపీఎస్ కోచింగ్ పథకాలను రద్దు చేశారని, బీసీలకు ఒక్క కొత్త పథకమైనా జగన్ గారు ప్రకటించారా అని.. సీఎం జగన్ గారు ఒక సామాజిక వర్గానికి ముఖ్యమంత్రుల వ్యవహరిస్తున్నారని, బీసీలను మాత్రం బానిసల్లా చూస్తున్నారని, రాష్ట్రంలో ఒక్క బీసీ భవన్ నిర్మాణమైన చేపట్టారా 139 బీసీ కులాల్లో ఒక్క సామాజిక వర్గానికైనా కమ్యూనిటీ భవన్ నిర్మాణం చేపట్టారా..?. నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనారిటీ అని మాటల్లో వాటాలిస్తూ చేతల్లో మోసం చేస్తున్న మాయగాడు సీఎం జగన్ గారు అని, సీఎంకు తన సామాజిక వర్గం మీద ఉన్న ప్రేమ అభిమానం వారి పట్ల ఉన్న విలువ బీసీలపై లేదని, అందుకనే పనికిరాని పదవులు బీసీలకు, అధికారం ఆర్థిక బలం బడ్జెట్ అన్న పదవులు తన సొంత సామాజిక వర్గం వారికి ఇచ్చారని, 56 బీసీ కార్పొరేషన్ లో కేవలం జగన్ గారి భజన చేయడానికి పనికొస్తున్నాయని, 56 బీసీ కార్పొరేషన్లకు బిక్షగాళ్లకు చిప్పలో చిల్లర వేసిన విధంగా ఒకటి రెండు లక్షల కేటాయించి ఇంత దారుణంగా అవమానిస్తారా అని?. నిధులు విధులు లేని 56 బీసీ కార్పొరేషన్ లో ఎందుకు అని బీసీ సంక్షేమ శాఖ రాష్ట్రంలో అనాధ సంక్షేమ శాఖగా మారిపోయిందని, బీసీల అభివృద్ధి సంక్షేమం గురించి కనీసం ఒక్క నిమిషమైనా ఆలోచించే అధికారం మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకి లేదని, ఆయనకి నిత్యం ఇతర పార్టీలపై విమర్శలు చేయడానికి జగన్ గారిని పొగడ డానికి తప్ప ఆయనకి వేరే బాధ్యత లేదని, నిజంగా జగన్ గారికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రతి బీసీ కుటుంబానికి ఉద్యోగం ఉపాధి కల్పించాలని, ఈ బోడి నవరత్నాలతో ఎవరికీ పనిలేదని, నవరత్నాల వల్ల ఒక్క బీసీ జీవితం కూడా అభివృద్ధి చెందలేదని, బీసీ విద్యార్థుల మెడపై కత్తి పెట్టి ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి తూట్లు తోట్లు పొడిచి బీసీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసి పొమ్మనకుండానే పొగ పెట్టి బీసీ ఉన్నత విద్యను అభ్యసించే తల్లితండ్రులను అప్పులు పాలు చేసిన ఘనత సీఎం జగన్ గారిదే అని, జగన్ గారి పాలంలో బీసీల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని, కుల చేతివృత్తుల ధ్వంసం అయ్యాయి వారికి ఆకలి దరిద్రం వలసలు ఆత్మహత్యలే శరణ్యమయ్యాయని, సీఎం జగన్ గారు బీసీల గ్రామస్థాయి నాయకత్వాన్ని చంపేస్తున్నారు 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి బీసీలు సర్పంచులుగా కూడా ఉండద్దని జగన్ అడ్డుకోవడం దుర్మార్గంమని, బీసీల అంటే జగన్ గారి ఎందుకింత వ్యతిరేకత సమాధానం చెప్పాలని, బీసీల ఆధీనంలో ఉన్న ఎనిమిది వేల ఎకరాల అసైన్డ్ భూములను జగన్ గారి ప్రభుత్వం లాక్కొని సెంటు భూమి పథకానికి మళ్ళించారని, బీసీలను భూమిలేని పేదలుగా మార్చి బానిసలుగా తయారు చేస్తున్నది జగన్ గారు కాదా అని ? సబ్ ప్లాన్ నిధులు 35 వేల కోట్ల రూపాయలు దారి మళ్ళిన మాట నిజం కాదా అని, జయహో బీసీ సభ నిర్వహించే సత్తా బీసీ ఎమ్మెల్యేలకు, ఎంపీలకు మంత్రులకు, చైర్మన్ లకు లేదు కేవలం విజయసాయిరెడ్డి కే ఉందా అంటే బీసీలను ఎంత హీనంగా చూస్తున్నారో బీసీలు అర్థం చేసుకొని జగన్ కు సరైన సమయంలో బుద్ధి చెప్పాలని, నేటి సభలో పాల్గొన్నది బీసీలు కాదని, విజయవాడ నుండి చుట్టుపక్కల ప్రాంతాల నుండి 500 రూపాయలు బిర్యాని ఆశ చూపించి సభకు తీసుకొచ్చారని, కెపాసిటీ 25 వేల మంది మాత్రమే 86,000 మందికి ఎలా సర్దుబాటు చేస్తారని, అంబేద్కర్ మహనీయులు లాంటి వారితో జగన్మోహన్ రెడ్డి గారికి పోలికా? అని, జగన్ ను సంఘసంస్కర్త అని ఆర్ కృష్ణయ్య గారు కొనియాడడం చాలా దుర్మార్గంమని, బీసీలను అన్ని రకాలుగా మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి గారు బీసీల ద్రోహి అని, "నెవర్ బిఫోర్ నెవర్ ఆఫ్టర్" బీసీలను ఇంతలా మోసం చేసే జగన్మోహన్ రెడ్డి గారి లాంటి వ్యక్తి మరొకరు ఉండరని, బీసీల హృదయంలో జగన్ గారికి స్థానం లేదని, బీసీల వెన్నుపోటు దారుడుగా, బీసీల ద్రోహి గా జగన్ చరిత్రలో నిలిచిపోతారని మహేష్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నగర అధికార ప్రతినిధి స్టాలిన్, శంకర్ డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, నగర సంయుక్త కార్యదర్శి సాబింకర్ నరేష్, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు న్యాయం జరిగేవరకూ అండగా నిలుస్తాం: విసినిగిరి శ్రీనివాసరావు

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి: జనసేనపార్టీ నాయకులు, చీపురుపల్లి జనసేన మండల అధ్యక్షుడు విసినిగిరి శ్రీనివాసరావు చీపురుపల్లి మండలం, కర్లాం గ్రామంలో పర్యటించి, ఇంటింటికీ వెళ్లి జనసేన పార్టీ ప్రజలకు మేలుచేస్తున్న కార్యక్రమాలు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ భావజాలాన్ని తెలియ పరుస్తూ.. గ్రామంలో ఉన్న ప్రజలను కలుసుకొని వారి బాగొగులు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అమలు అవుతున్నాయా లేదా అని ఆరాతీశారు. ఈక్రమంలో బతేన అప్పయ్య, కొయ్యన లక్ష్మమ్మ అనే వృద్ధులకి వారు పెన్షన్ తీసుకొనే అర్హత ఉండి కూడా వాళ్ళకు ప్రభుత్వం పెన్షన్ నిలిపివేయడాన్ని గుర్తించామని, వారిరువురూ జీవనాధారం లేకుండా నడవలేని పరిస్థితుల్లో ఉన్నా పెన్షన్ ఇవ్వకపోవడం అన్యాయమని, వారిరిరువురికీ జనసేన పార్టీ తరుపున సహాయం అందిస్తామని అన్నారు. గ్రామంలో కొన్ని సమస్యలను గుర్తించామని, ఆ సమస్యలపైన, అర్హులైన ప్రజలకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి సహాయం అందేలా ప్రభుత్వానికి వినతిని అందించి ప్రజలకు న్యాయం జరిగేలా జనసేన పార్టీ తరుపున పోరాటం చేస్తూ ప్రజలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎచ్చర్ల లక్షుం నాయుడు, రామునాయుడు, కిరణ్, శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు పరీక్షలకు జనసేన ఉచిత శిక్షణా శిబిరం

శతఘ్ని న్యూస్: అమలాపురం: డా.బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతిని పురస్కరించుకుని అమలాపురం టీమ్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో, జనసేన నాయకులు డి.యం.ఆర్ శేఖర్ సౌజన్యంతో హైకోర్టు మరియు జిల్లా కోర్టు ఉద్యోగాలకు సంబందించి ఉచిత శిక్షణా తరగతులు మంగళవారం ప్రారంభించారు. తొలుత అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలాంకృతం చేసి, జోహార్లు అర్పించారు. ఈ శిబిరం స్థానిక జనసేన పార్టీ ప్రాంగణంలో (నల్లా శ్రీధర్ ఇంటి వద్ద) 15 రోజుల పాటు కొనసాగుతుందని, ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ జరుగుతాయని జనసేన నాయకులు డి.యం.ఆర్ శేఖర్ తెలిపారు. చాలా మందిలో అవగాహన లేని ఇటువంటి పరీక్షలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అందరికీ ఇలా ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం పొందే దిశగా నిష్ణాతులైన అద్యపకులచే నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాకినీడి ఆదినారాయణ, కంచిపల్లి అబ్బులు, ఇసుకపట్ల రఘుబాబు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, ఆర్.డి.యస్.ప్రసాద్, నాగ మానస, పడాల నానాజీ, గుర్రాల రాంబాబు, సుమారు 60 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 డిసెంబర్ 2022



దత్త జయంతి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ పిల్లా శ్రీధర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, వన్నెపూడి గ్రామం నందు దత్త జయంతి సందర్భంగా దత్త దేవుని సన్నిధిలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమాల్లో కమిటీ వారి ప్రేమ పూర్వక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ దత్త దేవుని దర్శించుకుని 5116 రూపాయలు విరాళంగా అందించడం జరిగింది. మరియు అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకుని అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1116 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొయిల్లా నాగబాబు, దొడ్డిపట్ల దత్త చల్లారావు, మొయిల్లా నాగబాబు, గొల్లపల్లి రాజారావు, మొయిల్లా సూర్య చక్రరావు, దొడ్డిపట్ల సత్తిబాబు, నక్క బాబి, ఎర్ర సతీష్, పత్తిపాళ్ళ శివ, పత్తి పళ్ళ సత్తిబాబు, గొల్లపల్లి కృష్ణార్జున, దొడ్డిపట్ల వీర కృష్ణ, మరియు జన సైనికులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

జనసేనాని సీఎం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ పిల్లా దీపికా శ్రీధర్

దత్త జయంతి సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి పోటీ చేసి అధిక మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి అవ్వాలని డాక్టర్ పిల్లా దీపికా శ్రీధర్ ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయ నందు 108 కొబ్బరి కాయలతో ప్రత్యేక పూజలు

శతఘ్ని న్యూస్: పిఠాపురం: పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా దీపిక శ్రీధర్ దత్త జయంతి సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలుపొంది మరియు ముఖ్యమంత్రి అవ్వాలని పిఠాపురం నియోజకవర్గ ప్రజల తరపున కుటుంబ సమేతంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయము నందు, స్వయంబు వెలసిన దత్తాత్రేయుని సన్నిధిలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం ప్రజల కోరిక మేరకు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారిని పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టాలని కుటుంబ సమేతంగా దత్త జయంతి సందర్భంగా 108 కొబ్బరి కాయలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దత్తుని అనుగ్రహంతో పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నుండి పోటీచేస్తే అత్యధిక మేజర్టీతో గెలిపించి ముఖ్యమంత్రిని చేసుకొంటామని అది పిఠాపురం ప్రజల కోరిక అని తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 23వ తారీఖున జరగబోయే ఐక్యరాజ్యసమితి సమావేశాలకి భారతదేశం నుంచి నలుగురు వ్యక్తులను పిలుస్తారు.. అందులో ఒక వ్యక్తి మన జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు అవ్వడం మన రాష్ట్రము చేసుకున్న అదృష్టమని, దేశం కోసం పాటుపడిన నాలుగురు వ్యక్తులను పిలుస్తారు. పవన్ కళ్యాణ్ గారు మన దేశం కోసం ఎంత పాటు పడుతున్నారనేది మన ప్రజల కన్నా ముందు ఐక్యరాజ్యసమితి గుర్తించింది కాబట్టి 2024 ఎలక్షన్ లో పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టి మన కష్టాలన్నీ కూడా తీర్చాలని పిఠాపురం నియోజకవర్గ ప్రజల తరపున మా కుటుంబ సభ్యుల తరపున దత్త జయంతి సందర్భంగా కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని మీడియా ముఖంగా డాక్టర్ పిల్లా శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మత్సకార నాయకులు పల్లేటి బాపన్న దొర, ఇంటి వీరబాబు, గొల్లపల్లి శివ, కందరాడ ఎంపీటీసీ పిల్లా సునీత, పిల్లా దినేష్, గట్టెం భీమరాజు, పిల్లా నాగేశ్వరరావు, పిల్లా ముత్యాలరావు, కందరాడ మాజీ సర్పంచ్ బొంతులాచారావు,వాకపల్లి సూర్యప్రకాష్, మాసా పెద్దపుత్రయ్య, సైతన చిట్టిబాబు, గుర్రం గంగాధర్, పిల్లా దాసు, డి సింహాచలం మరియు జన సైనికులు కార్యకర్తలు వీర మహిళలు నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది.

చెట్ల నరికి వేతను అడ్డుకొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: విజయవాడ 16వ డివిజన్ బాలాజీ నగర్ లో వైసీపీ నాయకుల ప్రోద్బలంతో అడ్డగోలుగా అనవసరంగా పెద్ద పెద్ద చెట్లు నరికివేస్తున్నారు. ఈ విషయం స్థానిక ప్రజలు జనసేన నాయకులకి తెలియచేయడంతో.. వారు చెట్ల నరికి వేతను అడ్డుకొని, నిలదీసి సంబందిత అధికారులకు ఫిర్యాదు చేసి చెట్ల నరికి వేత ఆపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంకుల బుజ్జి జనసేన నగర ఉపాధ్యక్షుడు వెన్నా శివశంకర్ వెంకటేశ్వర్రావు, నాగు, సత్యనారాయణ, చెక్కారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేక బాత్రూమ్ లో నివసిస్తున్న నిరుపేదకు జనసేన సాయం

శతఘ్ని న్యూస్: ఆముదాలవలస: బూర్జ మండలం, నీలంపేట గ్రామంలో, జనసేన పార్టీ నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరావు, ఎంపీటీసీ విక్రమ్ మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి వెళ్తున్న సమయంలో ఒక బాధాకరమైన సంఘటన చోటు చేసుకొంది.. ఉండడానికి ఇల్లు లేక బాత్రూమ్ లో నివసిస్తున్న నిరుపేద వ్యక్తిని చూసి చాలా బాధ అనిపించింది. ఇలాంటి వ్యక్తుల్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని మరియు అతనికి కొంత ఆర్థిక సాయం చేసి త్వరలో మీ కొడుకులుగా మేము జనసేన పార్టీ తరుపున ఎల్లపుడూ తోడుగా ఉంటాం అని జనసేన నాయకులు అతనికి భరోసా ఇవ్వడం జరిగింది.

బీమా చెక్ అందజేత..

కిషోర్ కుటుంబానికి జనసేన సమాచారం

డిసెంబర్ 13న క్రియాశీలక సభ్యుడు కిషోర్ కుటుంబానికి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా బీమా చెక్ అందజేత

శతఘ్ని న్యూస్: తుని నియోజకవర్గం: కోటనందూరు మండలం, బొద్దవరం గ్రామ జనసైనికుడు వేగి హేమ కిషోర్ ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. మరణించిన జనసైనికుడు పార్టీ క్రియాశీలక సభ్యుడు కావున పార్టీ తరుపున 5 లక్షల రూపాయల చెక్కు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా డిసెంబర్ 13వ తేదీన కాకినాడలో ముత్తా క్లబ్ లో ఇవ్వడం జరుగుతుంది. ఆ విషయాన్ని పార్టీ తరుపున బుధవారం వారి గ్రామానికి వెళ్లి కిషోర్ కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి వంగలపూడి నాగేంద్ర, కోటనందూరు మండల అధ్యక్షులు పెదపాత్రుని శ్రీనివాసు, సీనియర్ నాయకులు చోడిశెట్టి గణేష్ పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 08 డిసెంబర్ 2022



చేనేత సమస్యలను పరిష్కరించండి... జౌళి శాఖ అధికారికి పవనన్న చేనేత బాట వినతిపత్రం

చేనేత సమస్యల పరిష్కారం కొరకు బాపట్ల జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారికి వినతిపత్రం ఇచ్చిన "పవనన్న చేనేత బాట యువకులు

శతఘ్ని న్యూస్: చీరాల: చీరాల నియోజకవర్గంలో గత 154 రోజులుగా జనసేన పార్టీ తరుపున పవనన్న చేనేత బాట అనే కార్యక్రమం ద్వారా చేనేత కళాకారులూ(కార్మికులు) ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి పర్యటన చేస్తూ వేటపాలెం మండలం పూర్తిచేయడం జరిగింది. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో చేనేత కళాకారులూ ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను గుర్తించడం జరిగింది. ఈ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం తరుపున ఎటువంటి భరోసా కలిపించగలుగుతారు అనే దాని మీద జనసేన పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జనసేన పార్టీ చీరాల నియోజకవర్గ యువత ఆధ్వర్యంలో చీరాలలో ఉన్న బాపట్ల జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి జే.ఆర్ రాజవర్ధన్ ని కలిసి సమస్యల పరిష్కారం సంబందించిన వినతి పత్రం ఇవ్వడం జరిగినది. జనసేన పార్టీ గుర్తించిన మొత్తం పది రకాలైన సమస్యలను వివరించడం జరిగినది. వీటిలో ముఖ్యమైన అధిక విద్యుత్ ధరల సమస్య మీద, చేనేత అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కూడా నేతన్న నేస్తం పధకం వర్తించే విధంగా, చేనేత గర్భిణీ మహిళలు గర్భధారణ సమయంలో కోల్పోయే ఉత్పత్తి మీద తగిన భరోసా ఇప్పించే విషయంలో, చేనేత వయోవృద్ధులు ప్రత్యేక పెన్షన్ సదుపాయం కల్పించే విషయంలో, ఇంటి స్థలాలు ఇచ్చే సమయంలో మగ్గం నేసె చేనేత కుటుంబాలకు మగ్గం పెట్టుకునే విధంగా తగిన స్థలం మంజూరు చేసే విధంగా సంబంధిత కమిషనర్లకు పంపి పైన పేర్కొన్న సమస్యలకు పరిష్కారం లభించే విధంగా ప్రయత్నం చేస్తాను అని చెప్పడం జరిగినది. వృద్ధాప్యంతో మగ్గం నేయ లేని చేనేత కార్మికులు వేరే ఉపాధి లోకి మారాలి అనుకుంటే ఆయా వ్యక్తులను గుర్తించి సమాచారం ఇస్తే వాళ్ళఅందరికి తనకు ఉన్న అధికార పదవిని ఉపయోగించుకుని సంబంధిత బ్యాంకులలో లోన్లు ఇప్పించే విధంగా ప్రయత్నం చేస్తాను అని జే.ఆర్ రాజవర్ధన్ అత్యంత ముఖ్యమైన హామీ అనేది ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కర్ణ కిరణ్ తేజ్, వరం బూడిద, పసుపులేటి సాయి, పింజల సంతోష్, ఆమోదగిరిపట్నం జనసేన యువకులు వరుణ్, లంక భార్గవ్, గుంటూరు యువరాజ్, చేనేతపురి జనసేన యువకులు వద్ది తేజ, పాముజుల బాలవెంకట సుబ్బారావు, చీరాల పట్టణ జనసేన యువకులు షేక్ బాషా, గొర్ల రఘురాం, వావిలపల్లి రవి, నీలకంఠాపురం జనసైనికుడు పింజల దేవి వరప్రసాద్ మరియు కడకుదురు జనసేన నాయకుడు తోట అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.

రావూరి రమేష్ కుమార్తె వివాహానికి హాజరైన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: మంగళగిరి: మంగళగిరి సి.కే కన్వెన్షన్ నందు బుధవారం జరిగిన మంగళగిరి సిటీ కేబుల్ ఎం.డి రావూరి రమేష్ కుమార్తె వివాహానికి హాజరైన జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఎంటిఎంసి అధ్యక్షులు వెంకట మారుతీరావు, రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు (జె.ఎస్.ఆర్), సీనియర్ నాయకులు కొండలరావు, యర్రబాలెం గ్రామ అధ్యక్షులు సుందరయ్య తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

66వ వర్ధంతి సందర్భంగా బి.ఆర్ అంబేద్కర్ కు బొబ్బేపల్లి సురేష్ నివాళి

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి: మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గం లోని తోటపల్లి గూడూరు మండలం నరకూరు దగ్గర అంబేద్కర్ విగ్రహానికి సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ డిసెంబర్ 4వ తారీఖు తోటపల్లి గూడూరు మండలంలోని పేడూరు వద్ద కార్యక్రమాన్ని ముగించుకొని వస్తున్న తరుణంలో నరుకూరు కాలవ వద్ద ఇటీవల రెండు బర్రెలు రూరల్ నుంచి నరుకూరు మీదగా వెళ్లే కాలవ మరి ఆ కాలవని కట్టారు గాని దానిపైన మూతలైతే వేయలేదు. మరి ఆ కాలవ లో రెండు బర్రెలు ఇరుక్కుపోయి రాలేని పరిస్థితుల్లో జెసిబి తో బయటకు తీయడం జరిగింది. ఆ విషయంపై ఆ పెద్దాయన మమ్మల్ని ఈ పంచాయతీ కాలువ మీద నాలుగు రాళ్ల తో మూతవేస్తే బర్రెల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది ఈ పని చెయ్యించండి అని చెప్పి మమ్మల్ని అడగడం వెంటనే రెండు రోజుల్లో ఆ కాలవపైన నాపరాళ్ళు వెయ్యిస్తాం అని చెప్పి మాటిచ్చాం ఆ మాట ప్రకారం ఈరోజు అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా నాపరాళ్ళను తీసుకెళ్లి ఆ కాలవ మీద వెయ్యించి మూగజీవాలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశాం జనసేన పార్టీ ఒక మాట ఇచ్చిందంటే నిస్వార్థంగా చేతనైనంతవరకు పని చేసిపెడుతుంది అనడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి ప్రజలందరూ జనసేన పార్టీని ఆదరిస్తారని రాబోయే రోజుల్లో అంబేద్కర్ ఆశయాలు సాధించాలంటే జనసేన తోనే సాధ్యం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ఠాగూర్, చిన్న, వెంకటేశ్వర్లు, కిరణ్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

డా.బి.ఆర్.అంబేద్కర్ కు పాలకొల్లు జనసేన నివాళులు

శతఘ్ని న్యూస్: పాలకొల్లు: జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు చేగొండి సూర్య ప్రకాష్ విచ్చేశారు. ఆయనతో పాటు జిల్లా సెక్రటరీ బోనం చినబాబు, జిల్లా జాయింట్ సెక్రటరీ ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ నాయకుడైన డా.అంబేద్కర్ నిత్య స్మరణీయుడు అని ఆయన ఆలోచనలతో నడిస్తే ప్రతి రాష్ట్రం అద్భుతంగా ఉంటుందని తెలియజేసి ఆయనకు నివాళులు అర్పించారు. చినబాబు మాట్లాడుతూ భారత రత్న అంబేద్కర్ సిద్ధాంతాలతో పవన్ కళ్యాణ్ పార్టీ ని నడుపుతున్నారని అంబేద్కర్ కి పాలకొల్లు నియోజకవర్గం తరపున నివాళులు అర్పించారు. ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రసాదించిన మహానుభావుడు రిజర్వ్ బ్యాంకు స్థాపనలో ముఖ్యుడు, ప్రపంచం లో ఉన్నత విద్యను అభ్యసించిన వారిలో అగ్రగణ్యుడు, స్త్రీ హక్కుల పోరాటయోధుడు, శ్రామికుల పక్షపాతి, కుటుంబసభ్యులు చనిపోయినా వెళ్లకుండా స్వాతంత్ర్య పోరాటం లో అరెస్ట్ అయిన వారిని విడిపించి తరువాత వెళ్లిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, కులరహిత సమాజం కోసం నిరంతరం పోరాటం చేసిన పోరాట యోధుడు అంబేద్కర్ కి జనసేన పార్టీ తరపున నివాళులు అర్పిస్తున్నాము. పవన్ కళ్యాణ్ నిత్యం ఆయన ఆశయాలకోసమే పని చేస్తున్నారు. పార్టీ లో తిరగడానికి గర్వంగా ఫీల్ అవుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జిల్లా కార్యక్రమాల నిర్వహణ సభ్యుడు కొప్పిశెట్టి నాగరాజు, పోడూరు మండల అధ్యక్షులు పితాని వెంకటేష్, యాళ్ల రవీంద్ర నాయుడు, కాశెట్టి సురేంద్ర, గంట ముత్యాల రావు, ఇనుకొండ రమేష్, ఆర్.డి. ప్రసాద్, వెంకట నాయుడు, పోసింశెట్టి రమేష్, వేపుగంటి రమణ, కనపాల దాసు, యడ్ల పసాద్, లంక బోస్, చివటం వెంకట నాయుడు, వీర మహిళలు జిత్తుగ రియా, మైగాపుల పద్మజ, ముత్యాల అశ్విని తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట జనసేన ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి

శతఘ్ని న్యూస్: కొత్తపేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కొత్తపేట పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ గారి విగ్రహానికి కొత్తపేట జనసేన పార్టీ వీర మహిళ ఎంపీటీసీ శ్రీమతి పల్లి శాంతి, జిల్లా కార్యదర్శి బొక్క ఆదినారాయణ, కొత్తపేట మండల ఇంచార్జ్ కంఠం శెట్టి చంటి, నామాడి శివాజీ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 డిసెంబర్ 2022



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 డిసెంబర్ 2022



పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
GET IT ON Google Play Download on the App Store

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 డిసెంబర్ 2022



DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)





JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam